క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరికలు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

జన్నారం: మండలంలోని దేవునిగూడ గ్రామ బీజేపీ ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డి, నాయకుడు తిరుపతిరెడ్డి, లోతొర్రే మాజీ సర్పంచ్ నర్సింగరావు, టీజీపల్లె మాజీ సర్పంచ్ వెంకన్న, తదితరులు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, నాయకులు రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, గుర్రం మోహన్‌రెడ్డి, ముత్యం రాజన్న, టీకుమట్ల పంకజ, మున్ను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదం రాకేష్, గొర్రె మహేష్ యాదవ్, షాకీర్ అలీ, రాహుల్ యాదవ్, అబ్దుల్ ముజ్జు, నసేశ్వర్ పాల్గొన్నారు.

‘బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి’



ధర్మారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

భీమారం: ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ కోరారు. బుధవారం మండలంలోని ధర్మారం, రెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి ఆలం బాపు, నాయకులు మాడెం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌లు అందించాలి



స్లిప్‌ల పంపిణీ పరిశీలిస్తున్న తహసీల్దార్

జన్నారం: ప్రతీ ఓటరుకు ఓటర్ స్లిప్ అందించాలని తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కలమడుగులో బుధవారం బీఎల్వోలు ఇంటింటా ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండల క్లాత్, రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గూడ వెంకటేశ్, అధ్యక్షుడిగా గూడ బాలకిషన్, ప్రధాన కార్యదర్శిగా సామల మనోజ్, కోశాధికారిగా గాజుల చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా గూడ మహేశ్, కార్యదర్శులుగా గూడ శ్రీకాంత్, వెల్దండి రాజమౌళి, గూడ రమేశ్, గూడ సాయిలు ఎన్నికయ్యారు.


‘పది’లో మార్టిన్స్ విద్యార్థుల సత్తా



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మార్టిన్స్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. రిమ్షా తజ్మీన్ 10/10, బి.రిషిత్ 10/10 జీపీఏ సాధించగా పది మంది విద్యార్థులు 9.0 జీపీఏ, ఎనిమిది మంది విద్యార్థులు 8.0 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బుధవారం పాఠశాల డైరెక్టర్ సబీహా సుల్తానా, కరస్పాండెంట్ సయ్యద్ మిరాన్‌ఇమ్రాన్, ప్రిన్సిపాల్ సయ్యద్ వశీం రాజా వెండి నాణేలు బహూకరించి సత్కరించారు.

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్ అప్పగిస్తున్న పోలీసులు

భీమారం: మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంపత్ ఏప్రిల్ 9 న సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఆర్‌ఐ యాప్ ద్వారా ఫోన్‌ని కనుక్కున్న పోలీసులు బుధవారం యువకునికి అప్పగించినట్లు ఎస్సై రాములు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ముత్తయ్య, పున్నం పాల్గొన్నారు.

రెపరెపలాడిన అరుణపతాకం



జన్నారం: హమాలీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగుర వేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



లక్సెట్టిపేట: మేడే వేడుకల్లో పాల్గొన్న హమాలీ, పారిశుధ్య కార్మికులు



జైపూర్: ఎస్టీపీపీ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న హెచ్ఎంఎస్ అధ్యక్షుడు విక్రమ్



దండేపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో



భీమిని: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



నెన్నెల: జెండా ఆవిష్కరిస్తున్న తిరుపతి



రామకృష్ణాపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

- ఊరూరా ఎగిరిన ఎర్రజెండా
- వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

పాతమంచిర్యాల: చికాగో అమరుల త్యాగాల నుంచి పుట్టిన ఎర్రజెండా, మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం 138 వ మే డే వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, మార్క్స్‌కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో జాడి దేవరాజ్ జెండాలు ఎగురవేశారు.

బెల్లంపల్లి: ప్రపంచ కార్మికుల పర్వదినమైన మేడేను బుధవారం బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు. శాంతిఖని గని వద్ద ఏఐటీయూసీ పిట్ సెక్రెటరి దాసరి తిరుపతిగౌడ్, ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి కుక్కల ఓదెలు, 2 ఇంక్‌లైన్‌బస్తీలో ఎం.వెంకటస్వామి, సీపీఐ కార్యాలయం వద్ద ఆడెపు రాజమౌళి అరుణపతాకం ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, డీఆర్.శ్రీధర్, టీఎస్‌టీయూసీ నాయకుడు టి.మణిరాంసింగ్, సీఐటీయూ నాయకుడు రమణ, తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: పట్టణంలో సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, హమాలీ సంఘాలు, పారిశుధ్య కార్మికులు అరుణపతాకాలు ఎగురవేశారు.

జన్నారం: మండల కేంద్రంలో సీఐటీయూ, సీపీఎం, హమాలి సంఘాల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి కనిగరపు అశోక్, నాయకులు లింగన్న, బుచ్చయ్య, లక్ష్మణ్, జయ, అంజయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. గణేష్, బాపుజీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ముల్కల్ల శివారులోని ఇటుక బట్టీల వద్ద భారత విప్లవ కార్మిక సంఘం(ఐఆర్‌టీయూ), అనుబంధ సంఘమైన ఇటుక బట్టీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇటుకబట్టీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కామిల్ల జయకావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తలండి లచ్చన్న, కుర్మ లస్మయ్య, స్థానిక నాయకుడు కుర్ర అంజి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. గుడిపేట హమాలీ సంఘం ఆధ్వర్యంలో పునరావాస కాలనీ బస్టాప్ వద్ద జెండా ఎగురవేశారు.

రామకృష్ణాపూర్: ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పల్లెరాజు, రఘునాథ్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, అక్బర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: సోమగూడెంలో ఏఐటీయూసీ కార్యాలయం వద్ద బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్, కాసిపేట గనిపై పిట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు జెండా ఆవిష్కరించారు. నాయకులు బియ్యాల వెంకటస్వామి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్: మండలంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. తాండూర్ ఐబీ ప్రాంతంలో సీపీఐ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, మాదారం టౌన్‌షిప్‌లో ఎంపీటీసీ సభ్యుడు సూరం రవీందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద దరావత్ మంగీలాల్, తహసీల్ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకుడు దాగం రాజారాం జెండా ఎగురవేశారు.

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద సీనియర్ డ్రైవర్ దుర్గయ్య జెండా ఆవిష్కరించారు. జేఏసీ నాయకులు వీబీరావు, తోట సత్తయ్య, శివారెడ్డి, గోలిశంకర్, లింగయ్య, సీపీఐ నాయకులు శంకర్, మేకల దాసు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మార్కెట్ ఏరియాలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఐటీయూ కార్యాలయంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, హెచ్ఎంఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెల్ది సుదర్శన్, టీఎస్టీయూసీ కార్యాలయంలో సంజయ్‌కుమార్ జెండాలు ఎగురవేశారు.

భీమారం: మండల కేంద్రంలో హమాలీ సంఘం మండల అధ్యక్షుడు పెంద్యాల రాజన్న జెండా ఎగురవేశారు. అనంతరం మేళా తాళాలతో జాతీయరహదారి గుండా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాడేటి రవి, ఉస్కమల్ల పున్నం చందు, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: పట్టణంలో సీపీఐ, సీపీఎం, ఐఎఫ్‌టీయూ, హమాలీ సంఘం, ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్, అంగన్‌వాడీ హెల్పర్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ కార్యదర్శి నెన్నల సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం మధురాజ్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, సాధనబోయిన కృష్ణ, తగరం అశోక్, బొడెంకి చందు, గోపినాథ్, తదితరులు పాల్గొన్నారు.

భీమిని: భీమిని మండలంలోని ఖర్జీభీంపూర్‌లో ఏఐకేఎంఎస్ (అఖిల భారత రైతు కూలీ సంఘం) నాయకుడు రత్నం తిరుపతి, కన్నెపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నాయకుడు కె.మనోహర్, కాంగ్రెస్ నాయకుడు గోమాస డాగయ్య, సీఐటీయూ నాయకులు రాజలింగు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రత్నం తిరుపతి జెండా ఆవిష్కరించారు. నాయకులు జోసెఫ్, బీరయ్య, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శులు పెర్క రాజేశ్, గొంటి భూమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దేవవరం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

జైపూర్: మండల కేంద్రంలోని ఎస్టీపీపీలో హెచ్ఎంఎస్ అధ్యక్షుడు విక్రమ్ జెండాను ఆవిష్కరించారు. ఐకే1ఏ గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.



రామకృష్ణాపూర్: ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



మందమర్రిరూరల్: జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాలరూరల్(హాజీపూర్): ముల్కల్లలో ఇటుక బట్టీల వద్ద జెండా ఎగురవేస్తున్న నాయకులు



కాసిపేట: వేడుకల్లో ఏఐటీయూసీ నాయకులు



చెన్నూర్: హమాలీ సంఘం నాయకులు



తాండూర్: జెండా ఎగుర వేస్తున్న సీపీఐ నాయకుడు రేగుంట చంద్రశేఖర్



భీమారం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న హమాలీ సంఘం నాయకులు



బెల్లంపల్లి: పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



మంచిర్యాలఅర్బన్: ఆర్టీసీ డిపో ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ డ్రైవర్ దుర్గయ్య



వేమనపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు



పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న హమాలీ సంఘం నాయకులు

సహ చట్టంపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న రవి

దండేపల్లి: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ సంస్థ మంచిర్యాల జిల్లా జోనల్ సెక్రటరీ రాగుల రవి అన్నారు. మండలంలోని గూడెంలో బుధవారం పలువురికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిల్ ఫర్ సిటిజన్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సభ్యులకు ఐడీకార్డులు అందించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల నుండి మనకు అవసరమున్న ఏసమాచారమైనా పొందవచ్చన్నారు.

ఆటోయూనియన్ కార్యవర్గం ఎన్నిక

కాసిపేట: సోమగూడెం ఆటో యూనియన్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగపురి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా కాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బన్న శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గూడం రాజు, రాజలింగు, బి.రమేశ్, కోశాధికారిగా బీరయ్య, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సారంగపల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న డాక్టర్ రాజా రమేశ్

మందమర్రిరూరల్: మండలంలోని సారంగపల్లిలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చెన్నూర్ నియోజక వర్గ అధికార ప్రతినిధి డాక్టర్ రాజారమేశ్ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ నసీరొద్దీన్, మాజీ సర్పంచ్ తస్లీమా సుల్తానా, బీఆర్ఎస్ నాయకులు ఫిరోజ్, సంతోష్‌రావు, సురేష్ ఎంపీ గుణ, తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు సంతోష్‌కుమార్

వేమనపల్లి: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపీటీసీ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్‌అలీ కోరారు. బుధవారం వేమనపల్లి మండలంలోని బుయ్యారం, జిల్లెడ, జక్కెపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాలి మధు, ఓయూ జేఏసీ కో కన్వీనర్ దుర్గం మల్లేశ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మల్లేశ్‌నేత, శ్రీనివాస్, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడ్డదిడ్డ అలైన్‌మెంట్‌తో అవస్థలు..!

- రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ ప్రణాళిక గాలికొదిలేసినట్లేనా?
- మూలమలుపుతో పొంచిఉన్న ప్రమాదం



ప్రమాదకరమైన మూలమలుపు వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణాళిక ప్రకారం చేపట్టాల్సిన పనులను అడ్డదిడ్డంగా చేపడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సరైన మార్గంలో కాకుండా ఒకేసారి మూలమలుపు చేపట్టారని పర్యవసానంగా ప్రమాదాలు జరిగే అవకాశం తెచ్చి పెట్టారని ప్రజలు వాపోతున్నారు. ఒకరిద్దరి నాయకుల ప్రభావం వల్లే వారికి అనుకూలంగా మలిచారని కూడా ఆరోపిస్తున్నారు. అసలే బ్రిడ్జి నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందంటే మరోవైపు అసలు అలైన్‌మెంట్ సరిగ్గా లేదని కూడా మండిపడుతున్నారు. దశాబ్ద కాలంగా కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణంలో డిజైన్‌లో లోపాలు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. 2013లో చేపట్టిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను రైల్వేట్రాక్‌పై రైల్వే శాఖ గతంలోనే పూర్తి చేసింది. రైల్వేలైన్ పైన బ్రిడ్జి నిర్మాణం జరిగి కూడా కొన్నేళ్లు అవుతోంది. అయితే ట్రాక్‌కు రెండు వైపులా నిర్మించే రోడ్డు పనుల్లో అలైన్‌మెంట్ అస్తవ్యస్తంగా జరుగుతన్నాయని, ప్రధానంగా రామకృష్ణాపూర్ వైపు ఉన్న అలైన్‌మెంట్ పైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు కిలోమీటర్ పైగా చేపడుతున్న రోడ్డుపై నిర్మిస్తున్న బ్రిడ్జి లోపభూయిష్టంగా ఉందని పట్టణ ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు వాపోతున్నారు.

ఉన్నట్టుండి మూలమలుపు ఎలా...

అది రోడ్డైనా..బ్రిడ్జి అయినా ..సమాంతరంగా చేపట్టాలి. వాహనాలను ఒకేసారి మలిపేవిధంగా మలుపులు ఉండరాదు. అలాంటి మూలమలుపులు ప్రమాదాలకు దారితీస్తాయి. అయితే ఇక్కడ మాత్రం బ్రిడ్జి నిర్మాణాన్ని ఒకేసారి మలిచేశారు. అసలే మంచిర్యాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడం.. రోజు కొన్నివందల వాహనాలు ఈ మార్గంలో వెళ్తున్న తరుణంలో ప్రజల రద్దీ చూసైనా బ్రిడ్జి నిర్మాణం ఎందుకు సరైన అలైన్‌మెంట్‌తో చేపట్టలేదని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికే రెండు మూడు రోజులకోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఒకరిద్దరి కోసమేనా..?

బ్రిడ్జి నిర్మాణం అకస్మాత్తుగా మలుపు తిరగడానికి ఒకరిద్దరు రాజకీయ నాయకులు కారణమని తెలుస్తోంది. వాస్తవానికి రోడ్డు మరికొంత దూరం నేరుగా పోయి మలుపు తీయాల్సి ఉండేది. అయితే ఈ ప్రాంతంలో నాయకుల భూములు ఉండటం వల్ల వారి కోసం ప్రణాళిక మార్చేశారని, ఫలితంగా ప్రమాదకర మూలమలుపు వచ్చిందని అంటున్నారు. తాజాగా ఓ యువకుడు మంచిర్యాలకు వెళ్తూ ప్రస్తుత తాత్కాలిక రోడ్డు మూలమలుపు వద్ద ప్రమాదానికి గురై ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ప్రత్యామ్నాయ రోడ్డు మలుపే ఇలా ప్రమాదాలకు దారి తీస్తే ..మూలమలుపుతో కూడిన శాశ్వత బ్రిడ్జితో ఇంకా ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

‘ఇండియా కూటమి అభ్యర్థులను బలపరుద్దాం’



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం నాయకులు

పాతమంచిర్యాల: ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను బలపరుద్దామని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులను ఓడిద్దామని తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం నాయకులు పవన్, శ్రీకాంత్, కార్తీక్, అభి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.